# బొంబాయి కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలవారున్నారు. నెలకు వేనకువేలు ఆదాయాలు పొందేవారూ వున్నారు. సాగు లేక్కు అనుక్షణం స్వాధీనం చేస్తున్న పెద్దమనుషుల ఆదాయాలు, విలాసాలు తక్కువకావు. వారందరికీ అట్లానేవుంది, రైతులను మాత్రం కత్తిరించిపారేస్తామంటే, అది సాంఘిక న్యాయంకాదు సరిగదా, దానివల్ల పెద్ద ప్రతిఘటన వచ్చితీరుతుంది. హెచ్చుశిస్తుల భారం తగ్గవలసిందేకాని, అది ఒక్క భూమికే సంబంధించేకాదు. ఆదాయాలు పరిమితం కావాలేకాని, ఆస్తి [illegible] కాదు.

అదీగాక భూసంస్కరణలవల్ల పెద్దగా మిగులుభూమి వుంటుందని ఆశించడం పొరపాటు. సోషలిజం పేరిట భూసంస్కరణలను వట్టి కొనిపూసులాడడమే కాక, భూమిలేని పేదలు భూసంస్కరణలవల్ల లాభపడబోయేదిలేదు. గరిష్ట పరిమితులు పోను, పేదవానికి మనిషికి అర ఎకరా వచ్చేటట్లు కూడా వుండదు. దానితో వారి బ్రతుకు గడవదు. వ్యవసాయ భూమి పోలెపోతవుంది. ప్రాజెక్టు క్రింద వస్తేకాని పోరెన్లుక్రింద లక్షలాది ఎకరాలు ఉన్నాయి. వీటిని కూడా కేటాయించి వాటిని సాగుకు తెచ్చుకొనుటకు ధన సహాయం చేయడం ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుంది. అదీగాక కేవలం భూమిమీద సంవత్సరం పొడవునా పని వుండదు. దానిమీద జీవనం జరగదు. అందువల్ల ఇతర జీవనమార్గాలు చూడడం కూడా అవసరం. దానికి అహమ్మదాబాద్ కాంగ్రెస్ సూచించినమార్గం వుత్తమంగా కనపడుతుంది. వ్యవసాయ రంగానికి సంబంధించిన పరిశ్రమలతో చిన్న చిన్న గ్రామీణ పట్టణాలను అభివృద్ధి చేయాలని అహమ్మదాబాద్ కాంగ్రెస్ ఆర్థిక తీర్మానంలో వెలిబుచ్చబడింది. గ్రామీణ వ్యవస్థ కల్లోలానికి గురికాకుండా వుండాలన్నా, భూమిలేని పేదలు సుఖంగా జీవించాలన్నా అటువంటిమార్గం మంచిది. గ్రామాలు, భూమికి సంబంధించి ఏ సంస్కరణ తలపెట్టినా, అది సిద్ధాంత ప్రాతిపదికగాక, ఆచరణయుక్తంగా, ప్రయోజనకరంగా వుండేట్లు చూడడం అవసరం.

బొంబాయి కాంగ్రెస్ చేసిన తీర్మానాల్లో ఆహారధాన్యాల వ్యాపారాన్ని పూర్తిగా ప్రభుత్వం తీసుకోవడం, జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చేయడం వంటివి మరికొన్ని వున్నాయి. ఇక పబ్లిక్-ప్రయివేట్ పరిశ్రమల రంగాల పాత్రల నిర్ధారణ వున్నది. ఇవన్నీ చూడడానికి అబ్బా అనిపించవలసిందే కాని సామాన్య ప్రజలకు వీటివల్ల వొరిగేదేమీలేదు. ఆస్తిహక్కు ప్రతిఒక్కరికి వుండాలని ప్రధాని అన్నది. ఆస్తులే వుండకూడదన్నప్పుడు, ఆస్తి హక్కుల ప్రసక్తి ఎక్కడవస్తుంది? ఏమైనా బొంబాయి కాంగ్రెస్‌లో ఒక్క విషయం స్పష్టమైంది. ఇండికేట్ కాంగ్రెస్‌నాయకులు ప్రజలను భ్రమింపచేయడానికి, వారిని ఆకర్షించడానికి అతివాదంనాదాలు చేయడమేకాని, ఆచరణలో వారిది మామూలు మార్గమేనని తేలింది. ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలవల్ల, అనువుకాని ఆశలను కల్గించడంవల్ల ఇతరవర్గాల మీద ద్వేషం నూరిపోయడంవల్ల ప్రజల్లో అసంతృప్తి జ్వాలలను రేపి, అరాచకత్వానికి దారితీసి, కమ్యూనిస్టులకు ఎనలేని బలాన్ని చేకూర్చడంతప్ప ప్రజలకు మేలు చేయడం కాదని గర్తించడం అవసరం. సామాన్యప్రజలను రెచ్చగొట్టడం నిప్పుతో చెలగాటమని ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభువులకు తెలిసినట్లులేదు. ఈ ప్రమాదకర ధోరణి ఒకనాడు తమనుకూడా భస్మీపటలం చేస్తుందనే దీని వారు గమనించలేకున్నారు. వీరు తమ తప్పును ఎంత తొందరగా గమనిస్తే అది తమకు, కాంగ్రెస్‌కు, దేశానికి అంతమంచిది.

బొంబాయి వర్లీలో చవాన్‌గారు కొత్త భాగ్యవంతులను కొత్త రాజకుమారుల క్రింద చూపిస్తే, అప్పుడే అక్కడే ఒక మాజీ పార్లమెంటు సభ్యుడు రాజకీయ వాదుల రాజభోగాల సంగతేమిటని ప్రశ్నించాడు. అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రాం ఒకవైపు పూరిగుడిసెలను-పెద్ద సౌధాలను పోల్చి మాట్లాడితే, మరో కేంద్రమంత్రి శ్రీ సి. బి. కె. రావు, ముందు మంత్రుల ఆడంబరాలు విసర్జించాలని, కనీసం ఓడల వంటి విదేశీకార్లను వుపయోగించబోమనే ప్రతిజ్ఞ తీసుకోవాలని వెలిబుచ్చారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ, రాజప్రాసాదాలవంటి భవనాల్లో నివసిస్తూ, విలాసాలు అనుభవించే వారు సోషలిజాలనుగూర్చి ఎంతగా మాట్లాడినా వాటికి విలువలేదు. కమ్యూనిస్టుల వంటి దేశద్రోహులు; ముస్లింలీగ్, డి.ఎం.కె. వంటి మతకులతత్వపార్టీల సహకారాన్ని పొందుతున్నవారు; సిండికేట్ కాంగ్రెస్‌ను నిందించడంలో కూడా ఔచిత్యంలేదు!

---

## ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

భారత స్వతంత్రపార్టీకి ఇప్పుడు ఎం. ఆర్. మసాని అధ్యక్షులయ్యారు. డాక్టర్ ఆర్. వి. కూవర్ (బొంబాయి) కార్యదర్శి అయ్యారు.

● అమెరికాలో భారతరాయబారిగా వున్న హైదరాబాద్ శ్రీ అలీయువర్‌జంగ్ డాక్టర్ చెరియన్‌గారి మరణంతో ఖాళీ పడిన మహారాష్ట్ర గవర్నరు గిరికి ఎంపికైనారు. మరి అమెరికా రాయబారిగా ఎవర్ని వేస్తారో?

● ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం రద్దు కావడంతో పశ్చిమాన 150 మంది తిరుగుబాటు నాగాలు విడుదలయ్యారట. వీరిలో చాలామంది చైనాలో సాయుధదాడుల్లో శిక్షణ పొంది వచ్చినవారట. ఇప్పుడు విడుదలైనవారుగాక ఇంకాంతమంది తీవ్రవాదులను దేశద్రోహ కార్యకలాపాలక్రింద జైళ్లలోనే వుంచివున్నారట. చాలా రాష్ట్రాలు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంగూర్చి యింకా తుదినిర్ణయాలు తీసుకోలేదుగాబట్టి చెదురుమదురుగా డిటెన్యూలు విడుదలయినారు.

● బడ్జెటు సమావేశంలోగా మహారాష్ట్ర- మైసూరు సరిహద్దు తగాదాలు ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే శివసేన మళ్లీ వీధుల్లోకి రావల్సివుంటుందని ఆ సేన నాయకుడు ప్రకటిస్తున్నారు. చండీఘర్‌కోసం సంత్ ఫతేసింగ్ ప్రకటన వుండనేవుంది.

---

ఖద్దరు
కొన్నిరకాలకు
20% రిబేటు
ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డువారి ఆదేశానుసారము సంక్రాంతి సందర్భములో అన్నిరకముల ఖాదీవస్త్రములకు 10% నుండి 20% వరకు రిబేటు యివ్వబడును.
ఈ రిబేటు 5-1-70 నుండి 15-1-70 వరకు ఇవ్వబడును
పొందూరు, సిల్కు రకాలు అనేకం వచ్చివున్నవి.
ఖాదీభాండారు
(ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు)
ట్రంకురోడ్డు-నెల్లూరు

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్. సి. రామయ్యంగారు
రంగనాయకులపేట - నెల్లూరు

నవీన వస్త్రాలయ
ట్రంకురోడ్
నెల్లూరు

మీ కొరకు సంక్రాంతి కానుకలు
క్యాలీ సింత్ - క్యాలికట్
బ్రోషో జార్జెట్ - బ్రోషో ఎల్‌పార్
కంజీవరం స్పెషల్ - బెనారస్
జార్జెట్ చీరెలు
ఇంకను ఎన్నోరకాలు-సూటింగ్సు, షర్టింగ్సు
బ్లౌజస్ వున్నవి. దయచేసి రాండి.
టెలిఫోన్ నెం. : 838.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)